

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 17 అక్టోబర్ 2024


## నూతన కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవన నిర్మాణానికి

# శంఖు స్థాపన...

- జిల్లా పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ కొత్త క్యాంపు కార్యాలయం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ





మిగతా 4లో

## డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన : ఎస్సై పరశురాం




మిరుదొడ్డి,మేజర్ న్యూస్: డ్రగ్స్ బారిన పడకుండా విలువైన జీవితాన్ని కాపాడుకోవాలని స్థానిక ఎస్సై పరశురాం అన్నారు. మండల కేంద్రములోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం రోజున డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెడుకు అలవాటు పడరాదని సూచించారు.తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యను అభ్యసించి సమాజంలో మంచి భావి భారత పౌరులుగా రాణించాలని అన్నారు.ఉపాద్యాయులు బోదిస్తున్న అంశాలను పాటిస్తూ వారికి మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమం లొ స్కూల్ ప్రిన్సిపాల్ తో పాటు టీచర్స్ పాల్గొన్నారు.

## రైతును రాజు చేయాలన్నది ప్రభుత్వ ధ్యేయం



- దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.
- వ్యవసాయ రంగంలో మార్పుల కోసం అనేక సంస్కరణలు.
- సన్నధాన్యం రైతుల ప్రోత్సాహానికి క్వింటాలకు రూ.500 బోనస్.
- శివ్వంపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి .
- జిల్లాలో 211 దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.
- 10,000 మెటెక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. న
- సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలుకు రూ. 23 20.
- సన్నధాన్యానికి రూ, 500 అదనపు బోనస్.
- కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి.

మిగతా 4లో

## విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన విద్యను అందించాలి



- విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు
- 10వ తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్
- విద్యార్థులకు బోధిస్తున్న అంశాల పై ఆరా
- పాటశాలలోని వంటశాల, స్టోర్ గది,బాలుర టాయిలెట్ల సందర్శన
- పాఠశాల ఆవరణలో మూత్రశాల పరిశీలన
- శంకరంపేట ఆర్ మండలంలో విస్తృతంగా పర్యటించి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను
- మండలంలో పరిసరాల పరిశుభ్రత పరిశీలించిన కలెక్టర్

*: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్*

మిగతా 4లో

# ప్రజలను తప్పుదోవ పట్టించడమే కేసిఆర్ కుటుంబ లక్ష్యం

**- రాడార్ కేంద్రానికి అనుమతి ఇచ్చింది టిఆర్ఎస్ ప్రభుత్వమే...! - గురుకుల వసతి గృహాల అద్దెలు చెల్లించని కెసిఆర్ సర్కార్ - తెలంగాణ సెంటిమెంట్ తో ఇంకెంతకాలం చెలగాటమాడుతారు -డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**



గజ్వేల్ మేజర్ న్యూస్:-తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించడమే కేసిఆర్ కుటుంబ లక్ష్యమని ఇందుకు రాడార్ కేంద్ర అనుమతి, గురుకుల వసతి గృహాల అద్దెల చెల్లింపు అంశాలు నిదర్శనంగా నిలుస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పిడిచేడ్, వేముల ఘాట్, పల్లెపహాడ్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పేరుతో అప్పులపాలు చేసిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటని నిలదీశారు. రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఘనత గత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుండగా, కనీసం పేద విద్యార్థులు విద్యనభ్యసించే గురుకులాల అద్దెలు చెల్లించలేని దుస్థితికి తెచ్చినట్లు నిలదీశారు. అంతేకాకుండా 2017 లో దామగుండం అటవీ ప్రాంతంలో రాడార్ కేంద్రానికి అనుమతి ఇవ్వగా, దేశ రక్షణతో ముడిపడి ఉన్న ఈ అంశాన్ని కేటీఆర్ రాద్ధాంతం చేస్తున్నట్లు విమర్శించారు. పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా కేంద్రం రాడార్ కేంద్ర ఏర్పాటుకు ముందుకు రాగా, సీఎం రేవంత్ రెడ్డికి ఆ ఘనత, క్రెడిట్ దక్కుతుందనే దురుద్దేశంతో ప్రజలను రెచ్చగొడుతూ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చి దండుకోగా, చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమవుతున్న కారణంతో కాంగ్రెస్ సర్కార్ ఆక్రమణలను తొలగిస్తుండడంతో తప్పు దోవ పట్టిస్తున్నట్లు ఎద్దేవా చేశారు. మూసి నిర్వాసితులకు మంచి ప్యాకేజీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తూ ఖాళీ చేయిస్తుండగా, వారిని రెచ్చగొడుతూ కేసుల పేరుతో లబ్ధి పొందే కుట్రలు పన్నుతున్నట్లు విమర్శించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినప్పటికీ ఇంకా వారికి బుద్ధి రాలేదని, అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఆ పార్టీని భూస్థాపితం చేయగా, ఉనికి కాపాడుకునేందుకు తెలంగాణ సెంటిమెంటును మరోసారి సొమ్ము చేసుకునే ప్రయత్నిస్తుండగా, వారి అక్రమాలు, అవినీతిని ప్రజలు ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఉద్యోగులకు జీతాలు, కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించలేని దుస్థితి దాపురించగా, ఇప్పుడిప్పుడే రాష్ట్రం ఆదాయాన్ని పెంచుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, న్యాయవాది అశోక్ రెడ్డి, నాయకులు సుభాష్ చంద్రబోస్, వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాములు గౌడ్, శివారెడ్డి, అంజాద్, అశోక్, అంజా గౌడ్, నర్సి%శీ%హారెడ్డి, యాదగిరి, ప్రవీణ్ గుప్త, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధి కి ప్రత్యేక కృషి

## దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

### పుల్కల్ మండలం బస్వాపూర్ లో రూ.125 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...అందోల్ నియోజకవర్గంలో విద్యా వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం బస్వాపూర్ లో 125 కోట్లతో 33 ఎకరాలలో నిర్మించనున్న సమీకృత గురుకుల పాఠశాల భవనాల నిర్మాణానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అందోల్ ప్రాంతం విద్య వైద్య రంగాలలో అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల లో గెలుపు ఓటములు సహజమని గతంలో సమైక్య రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో నియోజకవర్గంలో మూడు పాలిటెక్నిక్ కళాశాలలు, సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాల, టెక్మల్, అలాదుర్గ రేగోడు మండలాలలో మోడల్ పాఠశాలలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ ప్రాంతం విద్య వైద్య రంగాలలో వెనుకబడి ఉండడంతో విద్యా వైద్య రంగాల అభివృద్ధి ద్వారా నిరుపేద ప్రజల జీవితాలలో మార్పు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి విద్యార్థులు ఇక్కడే ఉన్నత విద్యాభ్యాసం పొందేలా అవసరమైన అన్ని రకాల కళాశాలలు, పాఠశాలలు నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుల్కల్ మండలం బస్వాపూర్ లో రూ .125 కోట్లతో నిర్మించనున్న సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలో విద్యారంగంలో ఎన్నో రకాల మార్పులు వస్తాయన్నారు. ఇక్కడి విద్యాసంస్థలలో ఇక్కడి విద్యార్థులు ప్రవేశం పొందేలా స్థానిక ప్రజలు చొరవ చూపి ప్రభుత్వం కల్పిస్తున్న విద్య వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారం నేర్పేలా అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు



ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడానికి అవసరమైన వివిధ రకాల నైపుణ్యాలలో శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యరంగం అభివృద్ధి కోసం వట్పల్లిలో రూ. 30 కోట్లతో 30 పడకల ఆసుపత్రి, జోగిపేటలో 150 పడకల ఆసుపత్రి మంజూరు చేసినట్లు తెలిపారు త్వరలో నిర్మాణం పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న 15 రోజుల్లో సుమారు 168 కోట్ల రూ " లతో సింగూర్ పంట కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి దామోదర్ తెలిపారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధి కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్థాయి మోడల్ పాఠశాలలను సమీకృత గురుకుల పాఠశాలలుగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన : జిల్లా కలెక్టరు: ఏం.మను చౌదరి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి బుధవారం రోజున పర్యటించి సంబంధిత అధికారులకు తగు సూచనలను తెలియజేశారు. సిద్దిపేట అర్బన్ : మండలంలోని ఎన్సాన్ పల్లి లో నిర్మాణం పూర్తైన కేంద్రీయవిద్యాలయం భవనంను, భవనం పరిసరాలను పరిశీలించి భవన నిర్మాణం పూర్తైనందున విద్యాలయ భవనం చుట్టూ ప్లే గ్రౌండ్ ను సిద్ధం చేసి భవనం చుట్టూ మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్ది ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయంను తాత్కాలికంగా నిర్వహిస్తున్న ఎల్లంకి కాలేజీ నుండి వారం, పది రోజుల్లో నూతనంగా నిర్మించిన ఈ సొంత భావనంలోకి తరలించాలని విద్యాలయం ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట సిద్దిపేట అర్బన్ తహసీల్దార్ సలీమ్ మియా ఉన్నారు. సిద్దిపేట అర్బన్ : మండలంలోని మిట్టపల్లి గ్రామంలో గల సుడా లే-అవుట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సుడా ద్వారా ఏర్పాటు చేసిన వెంచర్ లో మొత్తం 111 ప్లాట్లలో ఇప్పటి వరకు అమ్ముడు పోయిన ప్లాట్ల వివరాలను తెలుసుకొని ఇంకా 98 ప్లాట్లు అమ్ముడు పొనందున ప్లాట్ల ధరను తగ్గించి మరోసారి ప్లాట్లను అమ్మడానికి పెట్టడంపై చర్యలు తీసుంటామని ఆయన తెలిపారు. సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్, సిద్దిపేట అర్బన్ తహసీల్దార్ సలీమ్ మియా, డిటిసిపిఓ వందనం, మున్సిపల్ ఎఇ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు. చిన్నకోడూరు : మండలం రామాంచలో నిర్మించిన సుడా రిసార్ట్ ను, సుడా పార్క్ ను పరిశీలించి 10 ఎకరాల స్థలంలో ఏర్పాటుచేసిన పార్క్ ను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట చిన్నకోడూరు తహసీల్దార్ జయలక్ష్మి తదితరులు ఉ



న్నారు. సిద్దిపేట అర్బన్ : మిట్టపల్లి గ్రామంలో అద్దెభవనంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, వారికి కల్పిస్తున్న సౌకర్యల గురించి తెలుసుకొని జిల్లా మహిళా సమాఖ్య భవనం సమీపంలో మహిళా గురుకుల డిగ్రీ కళాశాల భవనం నిర్మాణం కోసం కేటాయించిన 5 ఎకరాల స్థలంలో వెంటనే కళాశాల భవన నిర్మాణం చేపట్టాలని ఈడబ్ల్యూఐడిసి ఈఈ ని ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే కళాశాల భవనం నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా ఈడబ్ల్యూఐడిసి ఇంజనీర్లతో సమన్వయం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సునీత ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

**అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి**

గజ్వేల్ మేజర్ న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మరో పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం గూడు కల్పించనున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం మరో పది రోజుల్లో అమలు కానున్నదని ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వగా రెండో ప్రాధాన్యతలో భూమి ఉన్నవారికి ఇండ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని వారు తెలిపారు. గత పాలకులు ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను మోసం చేశారని వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ మోసాలను నమ్మకనే గత అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చారన్నారు. ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ పాలన సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని రేవంత్ రెడ్డి సారథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని వారు పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లోని అసంపూర్తి నిర్మాణాల పూర్తి చేయడానికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వివరించారనన్నారు .

## ఆదర్శ పాఠశాలలో బోధించుటకు దరఖాస్తులు ఆహ్వానం




దరాయికోడ్ మేజర్ న్యూస్..సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రములో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో 2024-25 సంవత్సరానికి భౌతికశాస్త్రం,వృక్షశాస్త్రం,గణితము బోధించుటకుహెచ్చిటి ఉపాధ్యాయులు కావాలని ప్రిన్సిపాల్ పాపారావు ఒక ప్రకటనలో తెలపడం జరిగింది.ఆయా విషయాలలో (సబ్జెక్టు )పీజీ చేసి ఉండాలని,వారికి పిరియడ్ కు 182/రూపాయలు నెలకు 100పీరియడ్స్ 18200/రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని,ఆసక్తి గల నిరుద్యోగులు కళాశాల ప్రిన్సిపాల్ నెంబర్ 7659872601,8008417236సంప్రదించాలని లేదా నేరుగా ఉదయం 10-00గంటల నుండి సాయంత్రం 4-00గంటల వరకు పాఠశాల కు వచ్చి కలవాలని కోరడం జరిగింది.వారిని డెమో ద్వారా ఎంపిక చేయడం జరిగింది అని చెప్పడం జరిగింది.

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చుతా



- మెదక్ నియోజక వర్గంలో బీటి రోడ్లకు 15 కోట్లు మంజూరు
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

. మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్... గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతానని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ నియోజకవర్గంలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా నియోజకవర్గానికి మంజూరైన నిధుల విషయాన్ని ఆయన వెల్లడించారు మెదక్ నియోజక వర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన బీటి రోడ్లకు మొత్తంగా 15 కోట్లు మంజూరు అయ్యాయని ఆయన పేర్కొన్నారు. నియోజక వర్గంలోని ప్రతి పల్లెలో కూడా రోడ్డు లేకుండా ఏ పల్లె కూడా ఉండద్దు అనే లక్ష్యంతో పనిచేస్తానని ఆయన తెలిపారు. అంతే కాకుండా మెదక్ ప్రాంత అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పోలీస్ సిబ్బందికి వార్షిక ఆరోగ్య పరీక్షల

## కార్యక్రమాన్ని ప్రారంభించిన : సిపిఅనురాధ

**- బ్లడ్ శాంపిల్ ఇచ్చిన సిపి. - పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రైమర్ హెల్త్ సెంటర్లో బ్లడ్ శాంపిల్స్ అందజేత - ఆరోగ్యమే మహాభాగ్యం - ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు - ఆహారపు అలవాట్లలో మార్పు రావాలి -స్వాత్విక ఆహారం భుజించడం ఉత్తమం -పాలు పండ్లతో కూడిన ఆహారం తీసుకోవాలి**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులకు




సిబ్బందికి వార్షిక ఆరోగ్య పరిరక్షణలో భాగంగా బుధవారం రోజున జిల్లా కలెక్టర్ మను చౌదరి సహకారంతో ఇన్చార్జి డిఎంహెచ్వో ఆనంద్ ఆధ్వర్యంలో రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టారు. ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ ఈ నెల 16 నుండి వారం రోజులపాటు జిల్లాలో ఉన్న 26 పి హెచ్ సి సెంటర్లలో మొత్తం పోలీస్ సిబ్బంది1450 హెూంగార్డు నుండి అధికారుల వరకు అందరి బ్లడ్ షాంపిల్స్ సేకరించడం జరుగుతుందన్నారు. 56 రకాల టెస్టులు నిర్వహించిన తర్వాత వారి యొక్క టెస్టు రిపోర్టును బట్టి డీఎంహెచ్వో మరియు మెడికల్ అధికారుల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరికైనా హెల్త్ ప్రాబ్లం సివియర్ గా వెంటనే రెఫర్ చేసి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులకు సిబ్బంది అందరికీ హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు.ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. టెస్టులు ఎక్కువ చేయించుకుని మందులు తక్కువ వాడుకోవాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి మూడు, ఆరు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరు టెస్టులు చేయించుకోవాలని సూచించారు. డాక్టర్ యొక్క సలహాలు సూచనలు తప్పకుండా అందరూ పాటించాలని తెలిపారు. సమయం దొరికినప్పుడల్లా యోగ వాకింగ్ రన్నింగ్ చేస్తూ ఉండాలని సూచించారు.ఫ్యామిలీ ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. సరైన సమయానికి భోజనం తీసుకోవాలని కుటుంబం కూడా మనలో ఒక భాగమని మన జీవనశైలి మార్చుకోవాలని సూచించారు. టెస్టుల ద్వారా ఒక్కొక్కరి ప్రొఫైల్ తయారుచేసి మూడు భాగాలు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నవారిది ఒక ప్రొఫైల్, వచ్చే రోజులలో అనారోగ్య బారిన పడే వారిది ఒక ప్రొఫైల్, అనారోగ్యంతో ఉండి చికిత్స పొందుతున్న వారిది ఒక ప్రొఫైల్ గా తయారుచేసి విడతల వారీగా పోలీస్ కుటుంబ సభ్యులకు కూడా టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి డాక్టర్లు చెప్పే విధంగా నడుచుకునే విధానం గురించి కుటుంబ సభ్యులతో కౌన్సిలింగ్ నిర్వహి%శీ%చడం జరుగుతుందన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టు పోలీస్ నోడల్ అధికారి ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, ఆర్ఎస్ఐ వెంకటరమణ ప్రతిరోజు మానిటర్ చేస్తారని.అన్నారు. బ్లడ్ శాంపిల్స్ ను ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, పోలీస్ అధికారులు సిబ్బంది శాంపిల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని పోలీస్ సిబ్బంది వినియోగించుకోవాలని సూచించారు

**జిల్లా ఇన్చార్జి డిఎంహెచ్వో ఆనంద్ మాట్లాడుతూ....**

ఇలాంటి ప్రాజెక్టు నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని కోవిడ్ తర్వాత చాలామందికి హెల్త్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయని చెప్పారు.ఈ మధ్యకాలంలో యువకులు హార్ట్ ఎటాక్ బ్రెయిన్ స్ట్రోక్ తో చనిపోవడం మనమందరం చూస్తున్నామని తెలిపారు. పోస్ట్ కోవిడ్ వల్ల చాలామంది ఇబ్బంది పడ్డారని తెలిపారు ఈ మధ్యకాలంలో వయసుతో తేడా



లేకుండా బిపి, షుగర్ హార్ట్ ఎటాక్ సర్వసామాన్యంగా వస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమయం దొరికినప్పుడల్లా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేయాలని తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్లో పని చేసే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రిపోర్ట్స్ వచ్చిన తర్వాత విడతలవారీగా అందరికీ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి మధు, డాక్టర్ రేవతి, డిప్యూటీ డిఎంహెచ్వో, డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో, డాక్టర్ సరిత మెడికల్ ఆఫీసర్, రూరల్ సీఐ శ్రీను, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, రాజేష్, పూర్ణచందర్,రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ ఆరో వార్డ్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను జిఎంఆర్ యువసేన సభ్యులు ఘనంగా నిర్వహించారు.మంగళవారం రాత్రి బాలాజీ నగర్ లో జరిగిన జన్మదిన వేడుకల్లో కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి యువసేన సభ్యులు కాలనీ యువకుల మధ్యన భారీ కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం యువసేన సభ్యులు యువకులు పెద్ద ఎత్తున బాణాసంచా పటాకులు కాల్చి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు సుజాత మహేందర్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, బాలాజీ నగర్ యూత్ యువసేన సభ్యులు, కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో బుధవారం రోజు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు.అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత



ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ లేని విధంగా ముందుగానే ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు సెంటర్లు 473 వరకు ప్రారంభిస్తున్నామని తెలిపారు. గతంలో ధర్నాలు చేస్తేనే తప్ప ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని పేర్కొన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నబడులకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం 2300 వందలకు కింటాలుకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. దొడ్డువర్లు సన్నవర్లు సపరేట్గా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు దాన్యం కొనుగోలు కేంద్రాలు ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు కొనుగోలు చేయాలని తెలిపారు. అన్ని ధాన్యం కోలు కొనుగోలు కేంద్రాలు సక్రమంగా నడిచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,డీఎస్ఓ, మండల తహసిల్దార్ రజని కుమారి,ఏవో రాజ్ నారాయణ, ఆర్ఐ రాజు, ఐకెపి నిర్వాహకులు వెంకటరాజం,అమృత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత రావు, రమేష్ రెడ్డి దోమకొండ యాదగిరి,అల్లాడి వెంకటేష్, విప్లవ్ కుమార్,చింతల స్వామి,బైరం కుమార్ ఏనిశెట్టి అశోక్, కుమార్ సాగర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి

## *తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలుగు పుస్తకం ఆవిష్కరణ: కలెక్టర్ రాహుల్ రాజ్*



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి, కీలక ఆర్థిక సూచికలను క్రోడీకరించి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తోందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలియచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం కలెక్టర్ ఛాంబర్ లో ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలుగు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమగ్ర సమాచారం ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు ఫార్మాస్యూటికల్స్ సహా విభిన్న రంగాల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని, రాష్ట్రం యొక్క వ్యూహాత్మక స్థానం, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి మరియు సహాయక విధానాలు గణనీయమైన పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి మరియు ఉపాధి అవకాశాలను తెలియ చేస్తూ ప్రణాళికా శాఖ ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధనలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉ



పయోగ పడుతుందని అన్నారు.. ఈ పుస్తకం యొక్క ఖరీదు ఒక్కొక్కటి 150/- రూపాయలు. ఇవి ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయి. ఆఫీస్ వేళల్లో వచ్చి ఈ పుస్తకాన్ని 150/- రూపాయలు చెల్లించి తీసుకోగలరు. అని తెలిపారు. సమగ్ర సమాచారంతోపుస్తక రూపకల్పనలో భాగస్వాములైన అన్ని విభాగాల అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎం బద్రీనాథ్ ముఖ్య ప్రణాళిక అధికారి, డిఇఓ రాధాకృష్ణ డిఎస్ఓ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు గణాంక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవన నిర్మాణానికి శంఖు స్థాపన

- జిల్లా పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ కొత్త క్యాంపు కార్యాలయం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కలిసి, ఓల్డ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగాణం లో బుధవారం నూతన కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమం జిల్లాలో ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల



సమక్షంలో జరిగింది. కొత్త కార్యాలయం నిర్మాణం కోసం సుమారు 2.5 కోట్ల రూపాయలు వ్యయం చేయనున్నారు. ఈ సందర్భంగా దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, జిల్లా పరిపాలనను మరింత సమర్థవంతంగా



నిర్వహించడానికి ఈ కొత్త క్యాంపు కార్యాలయం కీలకమని, ఇది ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సహకరిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ఈ కార్యాలయం నిర్మాణం జిల్లా అధికారులకు సక్రమ వసతులు కల్పించడం ద్వారా పరిపాలనా విధులు మరింత సులభతరం చేస్తుందని అన్నారు. ఈ భవనం ఆధునిక సదుపాయాలతో, పర్యావరణహిత విధానాలను అనుసరించి నిర్మించబడుతుందని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, ఎస్పీ రూపేష్, ట్రై నీ కలెక్టర్ మనోజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయాలన్నది ప్రభుత్వ ధ్యేయం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రైతును రాజు చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా శివ్వంపేట లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సన్న రకం దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం మొత్తం 211 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కామన్ వెరైటీ ధాన్యానికి క్వింటాలుకు రూ.2300, సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలుకు రూ. 2320 రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రోత్సహించడం కోసం బోనస్ గా క్వింటాల్ కు 500 రూపాయలు అందజేస్తుందన్నారు. దీంతో రైతులు అధిక దిగుబడును సాధించడానికి ఉత్సాహంగా పంటలు చేస్తారన్నారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు పంపిన దాన్యమును వెంటనే అన్లోడింగ్ చేసేలా అవసరమైన ఆమాలీలను నియమించుకోవాలని మిల్లర్లకు సూచించారు. ట్రాన్స్పోర్ట్ సమస్యలు తలెత్తకుండా అన్ని కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలని తేమ చూసే మిషన్ కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని గోనె సంచులు అమల్లో కొరత



లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రైతు సంక్షేమం కోసం 2 లక్షల రుణమాఫీని ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా అమలు చేసిందన్నారు. రైతు సంక్షేమం కోసం వ్యవసాయ విధానాలలో అనేక మార్పులు తీసుకొచ్చిందన్నారు. రైతులకు మద్దతు ధర అందించడం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి , జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , అదనపు కలెక్టర్త మాధురి, జిల్లా సహకార శాఖ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నియామక పత్రాలను అందించిన విద్యాధికారి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం డీఎస్సీ 2024 లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన విద్యార్థి పాఠశాలలో పలు ఖాళీలకు గాను నిర్వహించిన డీఎస్సీ 2024 లో అర్హత సాధించి ఎంపిక కాబడ్డ అభ్యర్థులకు జిల్లా విద్యాధికారి ఉత్తర్వులను అనుసరించి కొల్చారం మండలంలో నూతనంగా వచ్చిన వారికి సత్యనారాయణ రావు నియామక పత్రాలు అందజేశారు. ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియం కొల్చారం లో జీవశాస్త్రం, ఉర్దూ పండిత్, సెకండరీ గ్రేడ్. అంసాన్పల్లి ప్రాథమిక పాఠశాలలో సెకండ్ గ్రేట్ టీచర్. ప్రాథమిక పాఠశాల కొల్చారం పాఠశాలలు ప్రత్యేక ఉపాధ్యాయులు. రాంపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుల కు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రావు. సంపత్ సాయి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు

## జిల్లా జడ్జి లక్ష్మి శారద



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..ఈ నెల 19 న తెలంగాణా హై కోర్టు జడ్జి విజయసేన్ రెడ్డి మెదక్ జిల్లాలో పర్యటించనున్నారని, జడ్జి పర్యటన కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా జడ్జి లక్ష్మీ శారద అధికారులను ఆదేశించారు. కోర్టు సెమినార్ హాల్లో బుధవారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు జడ్జి ఈనెల 19న మెదక్ జిల్లాలో ని ఏడుపాయల దర్శనం, మెదక్ చర్చ్, అల్లాదుర్గ్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ ను ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని, ఏలాంటి లోటుపాట్లురాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్డిఓ రమాదేవి, అదనపు ఎస్పి మహేందర్, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన విద్యను అందించాలి

## : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలను, మండలంలో శానిటేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ,10 తరగతుల విద్యార్థులకు , గణితం, బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు గణితం, ఆంగ్లం సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అనంతరంన్ ఉపాధ్యాయులతో సమావేశమై కలెక్టర్ పలు సూచన చేస్తూ ఇప్పటినుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. పాటశాల ఆవరణలోని బాలుర టాయిలెట్లను, పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఏవైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక మరియు సాధారణ సెలవు రిజిస్టర్ లను పరిశీలించినారు. ముందస్తు సమాచారం లేకుండా, సెలవు దరఖాస్తు ఇవ్వకుండా గైర్హాజరైన ఉపాధ్యాయుల పై తప్పకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ ఫ్రైడే డ్రై డే ఖచ్చితంగా అమలు చేయాలని,వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సాయంకాలం మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు కూడా దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి



చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే తన్నీరు హరీష్

- డయాలసిస్ సెంటర్ కు మరో 5 పడకలు మంజూరు - కొత్త 5 పడకలతో మొత్తంగా 15 పడకలతో అందుబాటులో కి రానున్న డయాలసిస్ సేవలు - వ్యయ ప్రయాసల నుండి ఉపశమనం - కిడ్నీ వ్యాధి గ్రస్థులు సద్వినియోగం చేసుకోవాలి




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా లోని కిడ్నీ వ్యాధి గ్రస్థులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు బుధవారం రోజున శుభవార్త చెప్పారు... మరో 5 పడకలు సిద్ధిపేట డయాలసిస్ సెంటర్ లో అందుబాటులో కి రానున్నట్లు తెలిపారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధిపేట ప్రాంతం లోని కిడ్నీ వ్యాధి గ్రస్తుల వ్యయప్రయాసలు దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ తరవాత సిద్ధిపేట లోనే తొలి డయాలసిస్ సెంటర్ ను మంజూరు చేసుకున్నామని చెప్పారు.. ఉమ్మడి రాష్ట్రం లో నగరాలకు పరిమితం అయిన డయాలసిస్ సెంటర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినక తొలి డయాలసిస్ సెంటర్ 5 పడకలతో సిద్ధిపేట లో ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గాల్లో డయాలసిస్ సేవలు అందుబాటులో కి తెచ్చామన్నారు... కిడ్నీ వ్యాధి తో బాధపడుతున్న రోగులు హైద్రబాద్ వెళ్లే పరిస్థితి.. కానీ ఆ బాధను గుర్తించి సిద్ధిపేట లోనే సెంటర్ ని ఏర్పాటు చేశామని చెప్పారు. వ్యాధి తో బాధపడుతున్న వారు ఎంతో మంది...లక్షలు ఖర్చు పెట్టిన నయం కానీ వ్యాధి ...కానీ ఉచితంగా నయం అయ్యే విధంగా సిద్దిపేట ప్రజలకు ఒక వరమని చెప్పారు . మొదట 5 పడకలతో మొదలైన డయాలసిస్ సెంటర్ ప్రజల అవసరల దృష్ట్యా మరో 5 పడకలు మంజురు కాగా కొత్తగా హరీష్ రావు కు మరిన్ని విజ్ఞప్తుల మేరకు మరో కొత్తగా 5 పడకలు మంజురు అయ్యాయి. రాష్ట్రం లోనే తొలి డయాలసిస్ సెంటర్ 2017 లో మొదట 5 పడకలతో ప్రారంభం అయింది.. హరీష్ రావుకు వచ్చిన అనేక విజ్ఞప్తుల దృష్ట్యా 2019 లో మరో 5 పడకలు మంజూరు చేశారు.. ప్రస్తుతం వందల మంది డయాలసిస్ సేవలు అందుబాటులో వస్తున్న తరుణం లో గడిచిన ఈ ఏడు సంవత్సరాలలో 78 వేల కేసులు అంటే వ్యాధి గ్రస్థులు రెండు మార్లు మూడు మార్లు చేసుకుకొనే అవకాశం ఈ డయాలసిస్ సెంటర్ లో బాధితులకు చికిత్స అందింది.డయాలసిస్ సెంటర్ లో మొత్తం 15పడకల తో డయాలసిస్ సెంటర్ అందుబాటులో కి రానుంది ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : డీఈవో శ్రీనివాస్ రెడ్డి



మేజర్ న్యూస్,నంగునూర్: ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందేలా కృషి చేస్తామని విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఎస్ ఎస్ సి గ్రాజ్యువేషన్ డే సందర్భంగా బుధవారం నంగునూరు మండలం నర్మెట హైస్కూలు లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరిగేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈసారి అత్యధిక శాతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు కొట్టారని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులతో పాటు నాణ్యమైన అధ్యాపకులచే మంచి విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయుల పనితనానికి నిదర్శనమే స్థానిక పాఠశాలలో అత్యధికంగా బాసర ట్రిబుల్ ఐటీ లో అర్హత సాధించారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచి ప్రతిరోజు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే విద్యార్థులను తీర్చిదిద్ది మంచి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తామన్నారు. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నైపుణ్యం గల అధ్యాపకులచే నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సిబ్బంది కొరతను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నర్మెట హైస్కూల్లో హిందీ పండిత్ ఖాళీ ఉండటం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎంఈఓ దేశిరెడ్డి అభ్యర్థన మేరకు డిప్యూటేషన్ పై హిందీ ఉపాధ్యాయిని త్వరలోనే పంపిస్తానని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.
జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన జరుగుతుందా తెలిపారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు దృష్టిసారించేలా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే పురస్కరించుకొని పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను డిఈఓ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేశి రెడ్డి, ఇంచార్జ్ హెచ్ఎం శ్రీనివాస్ గౌడ్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఆకునూరు పల్లె వాగుకు చెక్ డ్యాం మంజూరు చేయాలి

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరికి గ్రామస్తుల వినతి

చేర్యాల : మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో పోల్కమ్మ చెరువు లోకి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మళ్లించేందుకు పల్లె వాగు అబ్బోల్ల చింతల వద్ద చెక్ డ్యాం మంజూరు చేయాలని కోరుతూ జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డికి బుధవారం రోజున మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో ఆకునూరు గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు. గ్రామంలో ఉన్న పోల్కమ్మ చెరువు ఎండాకాలంలో పూర్తిగా ఎండిపోయి ఉంటుందని, అదేవిధంగా గ్రామంలో మహిళలు బతుకమ్మలను అదే చెరువులో వేస్తారన్నారు. ఆ చెరువు పూర్తిగా ఎండిపోయి ఉంటుందని రుద్రాయపల్లి వాగు వద్ద చెక్ డ్యాం నిర్మించినట్లయితే పోల్కమ్మ చెరువులోకి గోదావరి జలాలు చేరుతాయని వెంటనే చెక్ డ్యాం మంజూరు చేయాలని కోరారు. దీంతో కొమ్మూరి ప్రతాపరెడ్డి సానుకూలంగా స్పందించి చెక్ డ్యాం ఏర్పాటుకు



కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, కాంగ్రెస్ పార్టీఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అందె నాని, మాజీ సర్పంచ్ వెలగల లావణ్య రఘువీర్, సిపిఐ మండల నాయకులు గూడెపు సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు జంబుల వెంకటరెడ్డి, కోయినేని నరసయ్య, రణం శ్రీకాంత్, చెట్టే కొమురయ్య, బండారి సిద్దయ్య తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గత నాలుగు రోజుల క్రితం ఎక్కడినుండో 108 అంబులెన్స్ లో ఒక మగ వ్యక్తి వయసు 70 – 75 గల వ్యక్తిని సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినారు. అట్టి వ్యక్తి అప్పటినుండి అపస్మారక స్థితిలో ఉంటూ చికిత్స పొందుతున్నాడు. ఇతని రక్త సంబంధీకులు గాని బంధువులు గానీ ఎవరైనా గుర్తుపట్టినచో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని పోలీసు అధికారులు బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.

## ప్రైవేటు వాహనాలకు పోలీస్ సైరన్ బిగించరాదు

### ట్రాఫిక్ సి ఐ ప్రవీణ్ కుమార్




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: కొంతమంది వ్యక్తులు, ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా వారి సొంత వాహనాలకు పోలీస్ సైరన్ బిగించుకుని తిరుగుతున్నారనీ ట్రాఫిక్ సి ఇ ప్రవీణ్ కుమార్ అన్నారు.పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని కార్ డెక్కర్ షాపు యజమానులతో ప్రైవేటు వాహనాలకు పోలీసు సైరన్ బిగించరదంటూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తీసివేయడం జరిగిందన్నారు. ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా ప్రైవేటు వాహనాలకు పోలీస్ సైరన్ బిగించవద్దని సూచించారు. ఎవరైనా సైరన్ బిగించమని ఇబ్బంది పెడితే వెంటనే ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.పోలీసులకు తెలియకుండా ఎవరైనా సైరన్ బిగిస్తే షాపు యజమానిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



గుమ్మడిదల మేజర్ న్యూస్:రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 56 లక్షల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు.త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం కాబోతుందని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, సురభి నాగేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు, నరేందర్ రెడ్డి, తహసిల్దార్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## జల మండలిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పోస్టులను ఆప్‌గ్రేడ్‌చేసి పదోన్నతులు కల్పించాలంటూ సి.జి.ఎం.కు వినతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃజల మండలి విభాగంలో గత 30నుంచి 35 ఏళ్ళవరకు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి నేటికి పోస్టులను ఆప్‌గ్రేడ్ చేయకుండా,తగిన పదోన్నతులు కల్పించకపోవడంతో, వారు పాత పోస్టులతోనే పదవీ విరమణ పొందుతున్నారని,ఇప్పటికైన జల మండలి ఉన్నతాధికారులు స్పందించి, దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న సివరేజి సిబ్బంది పోస్టులను ఆప్‌గ్రేడ్‌చేసి, సీనియారిటీ ప్రకారం వారికి తగిన పదోన్నతులు కల్పించి ఆదుకోవాలని ఏస్సీ,ఏస్టీ వెల్ఫేర్ అసోసియేషన ఆఫ్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్ అండ్ సివరేజీ బోర్డు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు డి. ఆశోక్,ప్రదాన కార్యదర్శి బి. నర్సింగ్‌రావు, గౌరవ అధ్యక్షులు జి. లక్ష్మినారాయణలు బుధవారం ప్రత్యేకంగా గోషామహల్‌లోని జల మండలి సర్కిల్–1 కార్యాలయంలోనున్న చీఫ్ జనరల్ మేనేజర్‌నుకల్సి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జల మండలి గత 30నుంచి 35 ఏళ్ళనుంచి జి.పి.ఈ.,(వాటర్ అండ్ సివరేజీ),ఎస్.పి.ఈ.,టెక్నికల్ గ్రేడ్–1,సి.బి.,ఎం.బి.,ఈ.బి (వాటర్ అండ్ సివరేజీ)లో విధులు నిర్వహిస్తున్నప్పటికి, నేటి కి వారి పోస్టులను ఆప్‌గ్రేడ్ చేయకుండ,ఏలాంటి ప్రమోషన్లకు నోచుకోకుండగానే రిటైర్ అవుతున్నారని వారు ఆవేదనను వ్యక్తంచేశారు. సివరేజీలో సిబ్బం ది కొరత ఉన్నప్పటికి, తమకు అప్పగించిన విధులను ఎంతో క్రమశిక్షణతో నిర్వహించి,తమమీద అధిక భారం పడినప్పటికి,విధులపట్ల ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడంలేదని వారు సి.జి.ఎం.కు సమర్పించిన వినతిపత్రంలో వివరించారు. జలమండలిలోని సివరేజీ విభాగంలో మూడు దశాబ్దాలకుపైగా విధులు నిర్వహిస్తున్న జి.పి.ఈ.నుంచి ఎస్.పి.ఈ.,ఎస్.పి.ఈ.నుంచి టెక్నికల్ గ్రేడ్–2 సిబి,ఎం.బి.,ఈ.బి.సివరేజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న వారికి సీనియారిటీ ప్రకారం తగిన పదోన్నతులు కల్పించాలని వారు సి.జి.ఎం.కు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

# నేడు ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం



హైదరాబాద్ మేజర్ న్యూస్: గుడిమల్కాపూర్ లోని సాయిబాబా ఆలయంలో గురువారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య జి. రాఘవరావు తెలిపారు. నాడీ పరీక్ష ద్వారా గుండెనొప్పి ని నిర్ధారించి వైద్య (చికిత్స) సేవలు అందించడం జరుగుతుందని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు వైద్య జి. రాఘవరావు తెలిపారు. ప్రస్తుత సమాజంలో గుండె నొప్పి తీవ్రంగా పరిగణించిందని గుండె నొప్పి నివారించడానికి ఆయుర్వేద వైద్యంలో మందులు ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. మిగిలిన వివరాలకు 8985847503, 9705992509 మొబైల్ నెంబర్లు కు సంప్రదించాలని ఆయన కోరారు.

## బి.సి. కుల గణన ఆర్థిక సర్వేకు శ్రీకారంచుట్టిన సి.ఎం.రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కె. వేంకటేష్



సిటీ బ్యూరో,వేంజర్ న్యూస్ః స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి. రిజర్వేషన్లను ప్రొత్సహించేలా బి.సి.లకు రాజకీయ న్యాయం చేయడానికి సి.ఎం. ఏ. రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా బి.సి. జన గణనను చేపట్టడం ఎంతో హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,మేరు సంఘం రాష్ట్ర నేత కె. వెంకటేష్ అన్నారు. బి.సి.ల సామాజీక,ఆర్థిక,కుల,సర్వేను తక్షణమే ప్రారంభించి కేవలం 60 రోజుల్లో పూర్తి చేసి,స్థానిక ఎన్నికల్లో బి.సి. రిజర్వేషన్‌ను అమలు చేస్తామని సి.ఎం. రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంపట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. సి.ఎం. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బి.సి.ల సంపూర్ణ మద్దతు ఉంటుందని, బి.సి.లంఆతా ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నారని ఆయన చెప్పారు.

## పలువురు సబ్ రిజిస్ట్రార్లను బదిలీ చేసిన ఆర్.అండ్ ఎస్. ప్రిన్సిపల్ సెక్రెటరి డా. జ్యోతి బుద్ధ ప్రకాష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్రంలోని పలు జిల్లాల్లో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పలువురు సబ్ రిజిస్ట్రార్లు గ్రేడ్–1,గేడ్–2లను ఆకస్మాత్తుగా ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి డా. జ్యోతి బుద్ధ ప్రకాష్ బదిలీ చేస్తూ తగిన ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో మరికొందరు ఎస్.ఆర్.ఓ.లను ఓ.డి. పద్ధతినకూడ ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. జూలై నెల చివరి రోజున బదిలీ అయిన వారిలోనే అధికంగా ప్రస్తుతం ఎస్.ఆర్.ఓ.లు బదిలీ అయిన వారిలో ఉండడం ఎంతో గమనార్హం. కేవలం మూడు నెలల వ్యవధిలోనే ఎస్.ఆర్.ఓ.లు తిరిగి బదిలీ వేటుకు గురిఅయ్యారు. బదిలీ అయిన సబ్ రిజిస్ట్రార్లకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.....దూద్‌బౌలి ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న వై. గిరిజాకుమారిని,కాప్రా ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,శేరిలింగంపల్లి ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న బి. రాజశేఖర్‌రెడ్డిని,రంగారెడ్డి ఎం.బి. అండ్ ఏ. సబ్ రిజిస్ట్రార్‌గా, గండిపేట్ ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న కె. మహేందర్‌ను,వికారాబాద్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,సరూర్‌నగర్ ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న జి. జగన్‌మోహన్ రాజును,గోల్కొండ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్‌కు బదిలీ చేశారు. పర్గి ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న కె. మధుసూదన్‌రెడ్డిని,రంగారెడ్డి (ఓబి) ఆర్.ఓ. జాయింట్ సబ్ రిజిస్ట్రార్–2కు,కాప్రా ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న ఆర్. సతీష్‌కుమార్‌ను దూద్‌బౌలి ఎస్.ఆర్.ఓ.కు,ఉప్పల్ ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న ఆర్. సతీష్‌ను,మేడ్చల్–మల్కాజిగిరి ఎం.బి. అండ్ ఏ. సబ్ రిజిస్ట్రార్‌గా,కుత్బుల్లాపూర్ ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న జెట్టి సురేందర్‌ను,పటన్‌చెరువు (ఓబి) ఆర్.ఓ. జాయింట్ సబ్ రిజిస్ట్రార్–1కు బదిలీ చేశారు. కూకట్‌పల్లి ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న బి. సురేష్‌ను,హైదరాబాద్ ఎం.వి. అండ్ ఏ,జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా,పటన్‌చెరువు (ఓబి) ఆర్.ఓ. జాయింట్ సబ్ రిజిస్ట్రార్–1గా విధులు నిర్వహిస్తున్న ఎం. రవికాంత్‌ను,కొడంగల్ సబ్ రిజాస్ట్రార్‌గా,పటన్‌చెరువు (ఓబి) ఆర్.ఓ. జాయింట్ సబ్ రిజిస్ట్రార్–1గా విధులు నిర్వహిస్తున్న బి. శ్రీనివాస్‌ను,పర్గి సబ్ రిజిస్ట్రార్‌గా, ఘన్‌పూర్ స్టేషన్ సబ్ రిజిస్ట్రార్‌గా విదులు నిర్వహిస్తున్న మహ్మద్ అంజద్ అలీని,జనగాం సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. అదేవిధంగా మరికొంద రు సబ్ రిజిస్ట్రార్లను ఓ.డి. పద్ధతిలోకూడ బదిలీ చేశారు. బదిలీ అయిన వారిలో కరీంనగర్ రామగుండం సబ్ రిజాస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. బాలకిషన్‌ను,గండిపేట్ ఎస్.ఆర్.ఓ.గా,కరీంనగర్ మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఆసిఫుద్దీన్‌ను,శేరిలింగంపల్లి ఎస్.ఆర్.ఓ.గా,మెదక్ ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న ఎం. శ్రీలతను,సరూర్‌నగర్ ఎస్.ఆర్.ఓ.గా,ఖమ్మం సత్తుపల్లి ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న మోసెస్ భాస్కర్‌ను,మేడ్చల్–మల్కజిగిరి ఉపప్పల్ సబ్ రిజిస్ట్రార్‌గా, వరంగల్ నర్సంపేట్ ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న ఏ. గిరిధర్‌ను,కూకట్‌పల్లి ఎస్.ఆర్.ఓ.గా,నల్గొండ మోత్రుక్కూర్ ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న వి. ఆశోక్‌ను,కుత్బుల్లాపూర్ ఎస్.ఆర్.ఓ.గా, మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ ఎస్.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఆఫ్జలుద్దీన్‌ను,పటన్‌చెరువు (ఓబి) ఆర్.ఓ. జాయింట్ సబ్ రిజిస్ట్రార్–2గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరి డా. జ్యోతి బుద్ధ ప్రకాష్ తగిన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తుందని, బదిలీ అయిన సబ్ రిజిస్ట్రార్లు తమకు కేటాయించిన సంబంధిత ఎస్.ఆర్.ఓ. కార్యాలయాల్లో పదవి బాధ్యతలు స్వీకరించాలని తగన ఉత్తర్వులు జారీచేశారు.

# ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు : ఏఐవైఎఫ్

### 7700 కోట్ల బోధన ఫీజులు.. ఉపకారవేతనాల బకాయిలను సత్వరమే విడుదల చేయాలి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 7700కోట్ల ఇంటర్మీడియట్ ,డిగ్రీ, బీటెక్, పీజీ,బీఈడీ తదితర కోర్సుల విద్యార్థుల బోధన ఉపకారవేతన ఫీజు బకాయిలను సత్వరమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యం లో హిమాయత్ నగర్ లోని వై జంక్షన్ కూడలి వద్ద రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆర్. బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ,గత మూడు సంవత్సరాలుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన, చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకారవేతనాలు, బోధన ఫీజులు కలిపి 2021–24 విద్యాసంవత్సరం నాటికే రూ.7700 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఫీజుల విడుదల్లో ఆలస్యం, సంక్షేమ శాఖలు విడుదల చేసిన బిల్లులు ట్రెజరీల్లో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం అప్పులు చేసి కళాశాలల్లో ఫీజులు చెల్లించి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఫీజు బకాయిలను సంక్షేమ శాఖల ద్వారా కళాశాలలకు టోకెన్లు ఇస్తున్నా, ట్రెజరీ నుండి మాత్రం నిధులు మంజూరు కావడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఎన్నికల ప్రచారంలో నేతలు బోధన ఫీజుల బకాయిలను విడుదల చేస్తామని విద్యార్థుల పక్షాన ఉంటామని హామీ ఇచ్చారని,కానీ ఆ హామీని ప్రస్తుతం విస్మరిస్తున్నట్లు అనుమానం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య శాఖ మంత్రి గా ఉండి కూడా విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1400 ఇంటర్ కళాశాలల్లో 9లక్షల మంది




విద్యార్థులు ఉన్నారని, 944 డిగ్రీ కళాశాలల్లో 6లక్షల మంది విద్యార్థులు, 262 ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒక లక్షా 20వేల మంది విద్యార్థులు, 200 పీజీ కళాశాలల్లో 20వేల మంది విద్యార్థులు ఉన్నారని వీరిలో ప్రధానంగా ఉపకార వేతనాల మీదే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ అంటూ ప్రైవేట్ కళాశాలల్లను భయ భ్రాంతులకు గురిచేస్తున్నదని విమర్శించారు. ఉన్నత విద్యా రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రంలో వందలాది ప్రైవేట్ కళాశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధానంగా అధ్యాపకుల జీతభత్యాలు, కళాశాలల నిర్వహణ తదితర సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో విద్యా రంగ బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలల నిర్వహణ చేయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కూడా ఉన్నాయని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, కార్యవర్గ సభ్యులు కళ్యాణ్, అనీల్ కుమార్,మురళి, కిషన్, రవి, మృణాళిని, దీప్తి ,హసీనా, రమ్య, రవళి, సునయన తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు పారిశుధ్య సిబ్బందికి సహకరించాలి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇళ్ళలోని చెత్తను రోడ్లపై పారవేయకుండా,ఆ చెత్తను వేర్వేరు బుట్టలలో నింపి జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన శానిటేషన్ కార్మికులకు అంద చేయాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సూచించారు. బుధవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో ని చంద్రగిరికాలనీలో 'పరిశుభ్ర హైదరాబాద్ – వారసత్వ వ్యర్థాలు తొలగింపు' అనే కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మల్కాజిగిరి సర్కిల్ మెడికల్ ఆఫీసర్ మంజులతో కలసి, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో పరిశుభ్ర హైదరాబాద్ – వారసత్వ వ్యర్థాలు తొలగింపు' కార్యక్రమంలో భాగంగా 21 రోజు ల పాటు ఈ ప్రత్యేక కార్యాచరణను కొనసాగి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్ఎఫ్ఏ ఊర్మిళ, కాలనీవాసులు గౌలికర్ రవీందర్, గౌలీకర్ ఆనంద్, సూర్యనగర్ కాలనీ అధ్యక్షు లు సాయినాథ్, నాగరాజు, కృష్ణ, బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఓంప్రకాష్, సాయిసురేష్, బాల తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ కు 'రెసోనెన్స్' విద్యార్థులు

## - హైదరాబాద్ నుంచి 10, దేశవ్యాప్తంగా 60 మంది రెసోనెన్స్ విద్యార్థులు ఎంపిక



హైదరాబాద్, మేజర్ న్యూస్ : 'రెసోనెన్స్' హైదరాబాదుకు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మక ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మ్యాథమెటిక్స్ (ఐఓక్యూఎం) క్లియర్ చేసి రీజనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ (ఆర్ఎంఓ) 2024 కి అర్హత సాధించారు. ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మ్యాథమెటిక్స్ ని దేశంలోని గణిత ఉపాధ్యాయ సంఘం నిర్వహిస్తుంది. ఇది అపూర్వమైన విజయం. ఎందుకంటే, ఒకే పాఠశాల నుంచి ఇంతమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత కఠినమైన మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో మా విద్యార్థులు విజయం సాధించడం సంతోషకరమైన విషయం అన్నారు. అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న దృఢ నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. అద్భుత ఫలితాలను పునరావృతం చేయడం హర్షణీయమన్నారు. గత ఐదారు సంవత్సరాల నుంచి గమనిస్తున్న అంశం ఏమిటంటే, ఐఓక్యూఎంలో ఉత్తీర్ణ సాధించి ఆర్ఎంఓలో అదే కొనసాగిస్తే, ఐఐటీ, నీట్లో అగ్ర స్థానం పొందడం సులభమని తేలిందన్నారు. భవిష్యత్తులో విజయం సాధించేందుకు ఈ కృషిని కొనసాగించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులకు అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కలిగించడానికి ఉన్నత స్థాయి స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు కఠినమైన సమస్యలను పరిష్కరించే ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారని తెలిపారు. తక్కువ సమయంలో ఒలింపియాడ్ పరీక్షల్లో విజయం సాధించడమే కాకుండా.. దీర్ఘకాలంలో జేఈఈ, నీట్ పరీక్షలను సులభంగా అధిగమిస్తారని తెలిపారు. ఇది మా కోచింగ్ ప్రత్యేకత అన్నారు. ఈ పాఠశాల జేఈఈ, నీట్, యూపీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు బలమైన పునాది వేయాలన్న దృష్టితో స్థాపించబడిందని తెలిపారు. రెసోనెన్స్ ప్రత్యేకమైన పాఠ్య ప్రణాళికను రూపొందించిందని చెప్పారు. ఇది విద్యార్థులకు భావనా పరమైన స్పష్టత ఇస్తుందన్నారు. అప్లికేషన్ ఆధారిత బోధనపై ఎక్కువ దృష్టి పెట్టిందన్నారు. ఈ విశిష్ట విధానం విద్యార్థుల విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడుతుందని చెప్పారు. విద్యార్థులు ఐఐటీ, జేఈఈ, నీట్ ఫౌండేషన్ కోర్సులతో పాటు ఐఓక్యూఎం, ఐజేఎస్ఓ, ఎన్ఎస్ఈపీ, ఎన్ఎస్ఈబీ, ఎన్ఎస్ఈసీ, ఎన్ఎస్ఈఏ వంటి వివిధ జాతీయ, అంతర్జాతీయ ఒలింపియాడ్‌లలో వారి బోర్డ్ పరీక్ష తయారీకి అదనంగా శిక్షణ ఇస్తుందని తెలిపారు.

# అధునాతన ఆర్ డీఎన్ వైద్య చికిత్సతో వృద్ధుని ప్రాణాలు పదిలం

## ఏవిజయవంతంగా చికిత్స అందించిన కేర్ ఆస్పత్రి వైద్యులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బహుళ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న హైదరాబాద్ లోని చికడపల్లి చెందిన వృద్ధునికి బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి రోగి ప్రాణాలను నిలబెట్టారు. అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్), మధుమేహం, తీవ్రమైన హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న 74 ఏళ్ల వృద్ధుడికి అధునాతన ఆర్ డి ఎన్ (రేనల్ డినర్వేషన్ ట్రీట్మెంట్) వైద్య విధానంలో చికిత్స అందించి స్వాంతన చేకూర్చడం ద్వారా ఈ విభాగంలో కేర్ ఆస్పత్రి పురోగతి సాధించింది. బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రుల మెడికల్ సూపరింటెండెంట్ డా. అజిత్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం. అధిక రక్తపోటు, మధుమేహం, కరోనరీ ఆర్టరీ డిజీస్ తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధ రోగి గతంలోనే కరోనరీ యాంజియోప్లాస్టీ చేయించుకున్నారు. అయినప్పటికీ ప్రమాదకర రక్తపోటు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రాణాపాయస్థితిలో ఇటీవల బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రిలో చేరారు. అతని ఆరోగ్య ప్రమాణాలు ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యుల పరిశీలనలో తేలింది. అధిక మోతాదులో ఔషధాలను వినియోగించడం సైతం ఇందుకు దోహదం చేసింది. ఈ క్రమంలో రోగి నాన్– ఇస్కీమిక్ హైపర్టెన్సివ్ లెఫ్ట్ వెంట్రిక్యులర్ వైఫల్యాన్ని పొందే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో కేర్ ఆస్పత్రి వైద్యులు క్యాథ్ ల్యాబ్ క్లినికల్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. పి ఎల్ ఎన్ కపర్ది రోగికి మూత్రపిండ ధమనులపై.. అధునాతన ఆర్ డి ఎన్ (రేనల్ డిన్నర్ వేషం ట్రీట్మెంట్) వైద్య విధానం ద్వారా 11 మార్లు (11 సైకిల్ ఆబ్లేషన్) సురక్షితమైన చికిత్సను అందించారు. చికిత్స అనంతరం వారం రోజుల్లో రోగి రక్తపోటు మెరుగుపడింది, రోగి ఆరోగ్యం సాధారణ స్థితికి చేరుకోవడంతో అతడు వినియోగించే ఔషధాలను తగ్గించేందుకు వీలు కలిగింది. ఈ సందర్భంగా కేర్ ఆస్పత్రి క్యాథ్ ల్యాబ్ క్లినికల్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. పి ఎల్ ఎన్ కపర్ది మాట్లాడుతూ, "రెసిస్టెంట్ హైపర్ టెన్షన్" నిర్వహణలో మూత్రపిండ నిర్మూలన ప్రక్రియ ప్రభావాన్ని ఈ కేసు ఉదాహరణగా చూపుతుందన్నారు. తీవ్రమైన హైపర్టెన్సివ్ అనారోగ్యంతో బాధపడుతున్న రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ఈ విధానం యొక్క సామర్థ్యం వెల్లడవుతుందని చెప్పారు. కేర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. అజిత్ సింగ్ మాట్లాడుతూ, రోగి సంరక్షణ, వైద్య శ్రేష్టతకు కేర్ కట్టుబడి ఉందన్నారు. వినూత్న వైద్య చికిత్సలను అవలంబించడంలో తమ నిబద్ధతకు ఈ కేసు ఒక ఉదాహరణ అన్నారు. అత్యంత సవాలుతో కూడిన ఆరోగ్య సమస్యలకు అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించడంలో కేర్ ఆస్పత్రి అంకిత భావాన్ని కలిగి ఉంటుందని తెలిపారు.


# స్వయం ఉపాధి వర్గం ద్వారా టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోళ్లలో 50 శాతం పెరుగుదల

## - పాలసీబజార్‌లో టర్మ్ ఇన్సూరెన్స్ హెడ్ రిషబ్ గార్గ్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్న వారిలో యాబై శాతం స్వయం ఉపాధి పొందుతున్న వారేనని పాలసీబజార్‌లో టర్మ్ ఇన్సూరెన్స్ హెడ్ రిషబ్ గార్గ్ తెలిపారు. ఇప్పుడు 70 శాతం అమ్మకాలు స్వయం ఉపాధి వ్యక్తులకు అనుకూలంగా రూపొందించిన ప్లాన్ల నుంచే వస్తున్నాయన్నారు. ఎటువంటి ఆదాయ పత్రాలు అవసరం లేకుండా ప్రత్యేక టర్మ్ ప్లాన్ల ద్వారా ఈ వృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న వారికి ప్రత్యేకమైన టర్మ్ బీమా ప్లాన్లు మరింత విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులలో టర్మ్ ఇన్సూరెన్స్ గణనీయంగా పెరగడం అనేది పెరుగుతున్న ఆర్థిక అవగాహనకు స్పష్టమైన సూచిక అన్నారు. అందుబాటులో ఉన్న ప్రత్యేక ప్లాన్‌లతో వ్యాపార యజమానులు, ఫ్రీలాన్సర్‌లు తమ కుటుంబాలను రక్షించుకోవడం, ఆర్థిక భవిష్యత్తును భద్రపరచడం గతంలో కంటే సులభం అన్నారు. వ్యక్తులు, వ్యాపార యజమానుల ఆర్థిక స్థిరత్వాన్ని అంచనా వేయడానికి అనేక డిజిటల్ మెట్రిక్‌లు ఇప్పుడు ఉపయోగించబడుతున్నాయని తెలిపారు. సంప్రదాయ ఆదాయ రుజువులు పొందడం కష్టంగా ఉన్నప్పుడు.. ఒక ముఖ్యమైన మెట్రిక్ అనేది వ్యక్తి క్రెడిట్ యోగ్యత, క్రెడిట్ లేదా లోన్ చరిత్ర ద్వారా మూల్యాంకనం చేయబడుతుందని పేర్కొన్నారు. అదనంగా వాహనం ఇన్సూర్డ్ డిక్లేర్డ్ వాల్యూ (ఐడీవీ) వంటి ప్రూఫ్‌లను ఉపయోగించవచ్చన్నారు. కొన్ని సందర్భాల్లో, వ్యాపార విలువను నిర్ణయించడానికి బీమా సంస్థలు జీఎస్టీ డేటాబేస్‌ను కూడా సూచిస్తాయన్నారు. మ్యాక్స్ లైఫ్, టాటా ఏఐఏ, హెడీఎఫ్సీ లైఫ్, బజాజ్ అలయన్జ్ వంటి ప్రముఖ బీమా సంస్థలు ఈ పెరుగుతున్న జనాభా నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా ఆఫర్లను ఇస్తున్నాయని తెలిపారు. స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు తమ వార్షిక ఆదాయానికి 10 రెట్లు సమానమైన జీవిత బీమా కవరేజీని అందిస్తున్నారని పేర్కొన్నారు. ఉదాహరణకు, రూ. 3 నుంచి 5 లక్షలు సంపాదించే వారు రూ. 39 లక్షల కవరేజీని ఎంచుకుంటారన్నారు. అయితే, అధిక ఆదాయాన్ని ఆర్జించే వారు (10 లక్షల కంటే ఎక్కువ) సగటున రూ.1 కోటి పాలసీలను ఎంచుకుంటారని తెలిపారు. స్వయం ఉపాధి పొందిన టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలుదారులలో 74 శాతం మంది 27 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉన్న వారన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆర్థిక అక్షరాస్యత వనరులతో వారికున్న పరిచయం టర్మ్ ఇన్సూరెన్స్ మార్కెట్‌లో అధిక స్వీకరణకు దోహదపడిందని తెలిపారు. పాలసీదారులలో స్వయం ఉపాధి పొందిన పురుషులు 84 శాతం మంది ఉన్నారన్నారు. అయితే, స్త్రీల భాగస్వామ్యం కూడా పెరుగుతుందన్నారు. వ్యాపార ప్రపంచంలో మహిళలు ఎక్కువగా ప్రవేశించడంతో.. రాబోయే సంవత్సరాల్లో టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోళ్లలో వారి ప్రాతినిధ్యం పెరుగుతుందని అంచనా ఉందన్నారు.

# ఈ ఎన్ టిలో అత్యాధునిక పురోగతిపై సౌత్ జోన్ ఈ ఎన్ టి సర్జన్స్ కాన్ఫరెన్స్ - ధీన్ దయాల్..

## ఓటో లరింగాలజిస్ట్ ఆఫ్ ఇండియా టీజీ సౌత్ కాన్ఫరెన్స్ నిర్వాహక ఛైర్మన్




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ఈఎన్టీలో అధునాతన పురోగతులపై సౌత్ జోన్ ఈ ఎన్ టి సర్జన్స్ కాన్ఫరెన్సు్ను ఈ నెల 18 నుండి షామీర్పేటలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఓటొలారింగాలజిస్ట్ ఆఫ్ ఇండియా టీజీ సౌత్ కాన్ఫరెన్స్ నిర్వాహక ఛైర్మన్ డాక్టర్ ధీన్ దయాల్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుండి 1000 మంది ప్రతినిధులు ఈ కాన్ఫరెన్స్లో పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఈ కాన్ఫరెన్స్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు కేరళ కర్ణాటక తదితర దక్షిణాది రాష్ట్రాల నుండి ఈ ఎన్ టి వైద్య నిపుణులు వైద్య విజ్ఞాన శాస్త్రంలో అధునాతన పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. నైపుణ్యాన్ని పెంపొందించుకొని తాజా పురోగతులపై అవగాహన పెంపొందేలా చర్చ కార్యక్రమాలతో పాటు వర్క్ షాప్ లో ఉపన్యాసాలు శిక్షణ ఉంటుందని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో శస్త్ర చికిత్సలు సాంకేతిక ఆవిష్కరణలపై చర్చ జరుగుతుందని తెలిపారు. కంటి ద్వారా నిర్వహించిన మెదడు శాస్త్ర చికిత్స విజయవంతమైన నేపథ్యంలో ఆ పద్ధతి పై అవగాహన పెంపొందించడంతోపాటు చెవి ముక్కు గొంతు సర్జరీల విషయంలో అనేక నూతన పద్ధతులను అవలంబించే అంశంపై కూడా చర్చించనున్నట్లు తెలిపారు. రోబోటిక్ సర్జరీ లతో పాటు కృత్రిమ మేధస్సు కూడా గణనీయంగా పురోగతిని సాధిస్తున్న నేపథ్యంలో ఈఎన్టీ రుగ్మతల చికిత్సకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని కూడా అమల్లోకి తీస్తామని అన్నారు.

# ఎస్సీ మోర్చా రాష్ట్ర ఎస్సీ హాస్టల్స్ కన్వీనర్‌గా నియమితులైన నేరెడి మల్లేష్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ కు చెందిన నేరెడి మల్లేష్ ను ఎస్సీ మోర్చా రాష్ట్ర ఎస్సీ హాస్టల్స్ కన్వీనర్ గా నియమిస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో షెడ్యూలు కులాల విద్యార్థులు హాస్టల్స్ లలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, వాటిపై ఉద్యమాలు చేపట్టి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని అన్నారు. మల్లేష్ బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలకు కట్టుబడిన నాయకుడని తెలిపారు. నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నేతగా డివిజన్లో గుర్తింపు పొందాడని కొనియాడారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు కార్తి కిరణ్, అరవింద్ ,నవీన్ ,రాందాస్, సుభాష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై పార్టీ అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కష్టపడతానని మల్లేష్ స్పష్టం చేశారు.



పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు శ ఆరెకపూడి గాంధీ జన్మదినం పురస్కరించుకుని వారి నివాసంలో మహిళ సోదరి మణులు, మహిళ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# తిరుగు ప్రయాణంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రమాదస్థలిలోనే ఏడుగురు మృతి
- మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు
- డ్రైవర్ నామ్ సింగ్ కి తీవ్ర గాయాలులి

తూప్రాన్, మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా శివ్వంపేట మండలం రాట్నాపూర్ తాండా మూల మలుపు బ్రిడ్జి వద్ద కారు అదుపు తప్పి కాల్వలో పడిన సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం వల్ల సంఘటన స్థలం రోదనలతో మిన్నంటాయి. కారు నడుపుతున్న నామ్ సింగ్ కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం నర్సాపూర్ ఆసుపత్రికి అక్కడినుంచి మల్లారెడ్డి మల్టి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కు తరలించారు. మృత దేహాలను తూప్రాన్ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి. భీమ్లా తండాకు చెందిన డ్రైవర్ నంసింగ్ కు తీవ్ర గాయాలు, అతని భార్య శాంతి (38), కుమార్తె మమత (అమ్ము 12) మృతి చెందారు. సీతారాం తండా కు చెందిన
అనిత (35), హిందూ (13), శ్రావణి (12) మృతి చెందారు. తలపల్లి తండాకు చెందిన శివరాం ( 56), దుర్గి (45) మృతి చెందారు.



మృతదేహాలను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా దగ్గర ఉండి పోస్ట్ మార్టం చేయించారు. మూడు తాండాలలు శోక సముద్రంలో మునిగిపోయాయి. సిఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు



ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, భాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే శివ్వంపేట ఎంపిపి కల్లూరి హరి కృష్ణ, జెడ్.పి.టి.సి పబ్బ మహేష్ గుప్త, గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రా గౌడ్, సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించి, తీవ్ర గాయాలు అయిన కుట్టంబ పెద్ద డ్రైవింగ్ చేస్తున్న నామ్ సింగ్ ను మెరుగైన వైద్యం కోసం మల్లారెడ్డి మల్టి సుపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. అంతే కాకుండా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని దగ్గరుండి పోస్ట్ మార్టం చేయించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్త, ఎంపిపి కల్లూరి హరి కృష్ణ, గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రా గౌడ్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున ఎక్స్ గ్రెషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తక్షణ సహాయం కింద ఆర్థిక సహాయం అందించాలని కోరారు. తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట నాయకులు రమణ, శ్రీహరి, తదితరులు ఉన్నారు.

# మెరుగైన వైద్యం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం

**- వైద్యాఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ - ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఎంపీ సురేష్ కుమార్ శేట్కర్**



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల మరియు గ్రామ కేంద్రంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ప్రభుత్వ ఆసుపత్రి)నూతన భావన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ మరియు టీజీఐ ఐసీ ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అనంతరం మంత్రి ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన వైద్యం మరియు విద్యా అందియడమే ముఖ్య ఉద్దేశం నిజాంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను వైద్య సిబ్బందులను ఏర్పాటు చేస్తాం అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు నిజాంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జుక్కల్ నియోజకవర్గనికి మరియు ఆందోల్ నియోజకవర్గానికి సెంటర్ పాయింట్ గా ఉన్నందుకు ఈ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అని మంత్రి హామీ ఇచ్చారు అనంతరం మంత్రి హాస్పిటల్ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ కుమార్ శేట్కర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి రాకేష్ శేట్కర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లా ఉన్నతాధికారులు మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నిజాంపేట్ మండల మరియు గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

## విధులలో చేరిన నూతన ఉపాధ్యాయులు



మద్దూరు/మేజర్ న్యూస్: ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులు విధులలో చేరినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ వరదరాజులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ వరదరాజులు మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు వివిధ పాఠశాలలలో జాయినింగ్ పత్రాలను అందించినట్లు తెలిపారు. జాయిన్ అయిన వారిలో ఎస్ జి టి ఎస్ ఆరుగురు ఎల్ పి ఎస్ ముగ్గురు ఎస్సే ముగ్గురు మొత్తం 13 మంది ఉపాధ్యాయులు విధులలో జాయిన్ కావడం జరిగిందన్నారు.

## సిఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో మొబైల్ ఫోన్ స్వాధీనం

**బాధితునికి అప్పగించిన గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యంరాజు**



గజ్వేల్ :-సిఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో స్వాధీనం చేసుకొని బాధితునికి అప్పగించడం జరిగిందని గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యం రాజు అన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజులి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి చెందిన మహమ్మద్ ఖదీర్ గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో ఫోను ఎక్కడో పడిపోయిందని గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ , ఐఎంఈఐ నంబర్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగిందని, బుధవారం రోజు ఫోన్ దొరికిన అతని వద్ద నుంచి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా , లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని వెళ్లిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఇన్స్పెక్టర్ ముత్యం రాజు పేర్కొన్నారు, ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా సెకండ్ హ్యాండ్ ఫోన్ లు అమ్మితే కొనవద్దని సూచించారు.

# బిజెపి, టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు - డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించారు కనీస వసతులు మరిచారు**

**- గజ్వేల్ కు నాలుగు కిలోమీటర్ల దూరం - తరలించి బస్సు సౌకర్యం కల్పించలేదు - మల్లన్న సాగర్ భూ నిర్వాసితులు**

గజ్వేల్ మేజర్ న్యూస్ :-రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు బ్రాహ్మణ బంజేరుపల్లి వాసులు తెలిపారు. బుధవారం రోజు బీజేపీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి నర్సారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్, దూలం రాజు, అల్వాల కనకయ్య, నిమ్మరాజు, బాబు, చిన్నబాబు, సత్తయ్య, పోతారాజు భైరయ్య, ఎక్కల ఎల్లం, రవి, కాకల ఎల్లం, అల్వాల స్వామీ, సుతరీ మైసయ్య. శ్రీహరత్ పాటు 20 మందిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం. ఆర్ అండ్ ఆర్ కాలనీ నాయకులు మాట్లాడుతూ ప్రాజెక్టు పేరుతో ఉన్న గ్రామాలను ఖాళీ చేయించి అడివిలో వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలు మర్షారని వాపోయారు. గత ప్రభుత్వం నిర్వాసితులు ఎలా బతుకుతున్నారని మా వైపు చూసిన పాపాన పోలేదని స్పష్టం చేశారు. మల్లన్న సాగర్ నిర్వాసితులను గజ్వేల్ పట్టడానికి నాలుగు కిలోమీటర్లు తరలించి బస్సు సౌకర్యం కూడా కల్పించలేదని ఆరోపించారు. మల్లన్న సాగర్ లో బస్టాండ్ లో నిర్మించకపోగా, గతంలో చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణాలు ఆగిపోయినట్లు తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన బిజెపి అగ్ర నేతలు మల్లన్న సాగర్ నిర్వాసితులకు అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇంతవరకు హామీలు నెరవేర్చకపోగా ఆర్ అండ్ ఆర్ కాలనీ వైపు రావడం లేదని విమర్శించారు.

